రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
వాస్తవాలు పలుకు DD9 వార
తెలుగు దినపత్రిక
శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026

మారుతి నగర్‌లో షెడ్డు మీద షెడ్డు





శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18,(డిడి9 వార్త) :శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ మారుతినగర్ అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతు న్నాయి ముఖ్యంగా మారుతినగర్‌లో ఇన్‌స్టామార్ట్ పక్కనే కొనసాగుతున్న రెండు అంత స్తులపై షెడ్లు మీద షెడ్లు నిర్మిస్తున్నారు షెడ్డు మీద షెడ్డు నిర్మాణంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కూల్చి వెయ్యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు



అధికార పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ అరాచకం

తూంకుంటలో అక్రమ షెడ్ల నిర్మాణం

- కథ కిచెన్ ఎదురుగా ఎనిమిది షెడ్లు
- వెనుక భారీ షెడ్డు(ఫంక్షన్ హాల్)అక్రమమే
- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఒక్కో షెడ్డుకి భారీగానే వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు
- నిర్మాణాలు పూర్తి దశకు చేరుకున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం
- అధికారులకు సవాళ్లు విసురుతూ షెడ్డులు ప్రారంభానికి ఏర్పాట్లు
- ఫంక్షన్ హాల్ కు అప్పటి డిసి వసంత బ్రేకులు
- ఇప్పటి డిసి రామలింగం పైననే ఆశలు

2,3 లో



సమాజంలో ఉన్నత స్థాయి పదవులు చేసి నలుగురికి ఆదర్శంగా నిలవా ల్సిన పెద్దమనిషే అక్రమ షేడ్లు నిర్మాణాలు జరుపుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో సర్పంచ్ గా సైతం పదవులు చేపట్టారు అయిన నరే తన వంకర బుద్ధిని మాత్రం మార్చుకోలేదు. అక్రమ సంపాదన కోసం వక్ర మార్గాలు వెతుకుంటూ అరాచకాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి తూంకుంట కథ కిచెన్ ఎదురుగా ప్రధాన రహదారి అనుకుని ఎనిమిది షెడ్లు నిర్మాణాలు జరుపుతున్న పట్టించుకునే వారే లేకపోవడంతో గమనార్హం. డిడి9 వార్త వరుస కథనాలతో అదే కిచెన్ వెనుకాల ఉన్న ఫంక్షన్ హాల్ ను సైతం అక్రమ నిర్మాణం అని తేల్చి జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సింది గా అధికారులను ఆదేశించారు దీంతో అప్పటి డిప్యూటీ కమిషనర్ వసంత ఫంక్షన్ హాల్ ప్రారంభానికి అడ్డు కట్ట వేసేరు ఆ తరువాత వసంత ట్రాన్స్ ఫర్ అయ్యి వెళ్ళగా అదే స్థానంలో వచ్చిన డిప్యూటీ కమిషనర్ రామలింగం పైననే స్థానికులు ఆశలు పెట్టుకున్నారు. ఈ సారైన ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి అక్రమ నిర్మాణదారులకు గుణపాఠం చెప్తారో లేక అందరిలా సర్దుకుపోతారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

డీడీ 9 వార్తా, బ్యూరో చీఫ్

సీన్ రివర్స్

జోనల్ కమిషనర్ అదుర్స్



కూల్చివేతల తరువాత..



- అక్రమ నిర్మాణాల పై జోనల్ కమిషనర్ సీరియస్
- సుదర్శన్ నగర్ కాలనీలో భారీ షెడ్డు నేల మట్టం
- అక్రమ నిర్మాణ దారుల గుండెల్లో పరుగులు
- జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ మాలెంపాటికి సర్వత్రా ప్రశంసలు
- ఇక పై అక్రమ నిర్మాణాలు జరిపితే చర్యలు తప్పవు

4 లో

DD9 వార ఎఫెక్ట్

డిడి9 వరుస కథనాలకు కదిలిన యంత్రాంగం



కూల్చక ముందు..

డిడి9 వార్త,స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం హైదరాబాద్

అక్రమ నిర్మాణాలు జరుపుతున్న అక్రమార్కులకు ఇకపై కష్టకాలం వచ్చిందనే చెప్పాలి ఇన్నాళ్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వస్తారులే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారులే అనుకునే వారికి శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్ పెద్ద షాక్ నే ఇచ్చారు. సుదర్శన్ నగర్ కాలనీ లో జరిగిన తాజా సంఘటన అక్రమార్కులకు వణుకు పుట్టించింది డిడి9 వార్త వరుస కథనాలకు టౌన్ ప్లానింగ్ యంత్రాంగం కదిలింది. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3 ఏ శివారుల్లో ప్రారంభానికి సిద్ధమైన భారీ షెడ్డు ను తొలుత సీజ్ చేసి గురువారం కూల్చివేసేరు.

అధికార పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ అరాచకం

తూంకుంటలో అక్రమ షెడ్ల నిర్మాణం

- కథ కిచెన్ ఎదురుగా ఎనిమిది షెడ్లు
- వెనుక భారీ షెడ్డు(ఫంక్షన్ హాల్)అక్రమమే
- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఒక్కో షెడ్డుకి భారీగానే వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు
- నిర్మాణాలు పూర్తి దశకు చేరుకున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం
- అధికారులకు సవాళ్లు విసురుతూ షెడ్డులు ప్రారంభానికి ఏర్పాట్లు
- ఫంక్షన్ హాల్ కు అప్పటి డిసి వసంత బ్రేకులు
- ఇప్పటి డిసి రామలింగం పైననే ఆశలు





అక్రమంగా నిర్మించిన ఎనిమిది షెడ్లు





నాలాను ఆక్రమించి ప్రభుత్వ స్థలంలో షెడ్డు నిర్మాణం

గతంలో సైతం అదే కథ కిచెన్ వెనుకాల నాలా ను ఆక్రమించి ప్రభుత్వ స్థలంలో షెడ్డు నిర్మిస్తున్నారని అప్పటి తహసీల్దార్ సుచరిత హయాంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ నేతృత్వంలో రెవెన్యూ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి షెడ్డు ను కూల్చివేసేరు.ఇంత వరకు బాగానే ఉన్న కూల్చిన చోటునే మరల నిర్మాణాలు జరిపి అధికారులకు సవాళ్లు విసిరాడు అక్రమనిర్మాణ దారుడు అయితే ఈ సారి అడిగిన దానికంటే ఎక్కువ మామూళ్లు సమర్పించుకున్నా డనే విమర్శలు సైతం గట్టిగానే ఉన్నాయి అందుకే కాబోలు అదే టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ అక్రమ షెడ్డు వ్యవహా రంలో చూసి చూడనట్లుగా వ్యవహరించి పరోక్షంగా తన పూర్తి సహకారం అందించి ఆ షెడ్డు నిర్మాణంలో పాత్రధారు డయ్యారు అని విమర్శలు సైతం పచ్చాయి అదే అక్రమ షెడ్డు ఈ రోజున పెద్ద ఫంక్షన్ హాల్ గా రూపాంతరం చెందింది.

మామూలుగా తీసుకుంటున్న అధికారులు

అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమార్కుడి పంచన చేరి వారిచ్చే ముడుపులకు దాసోహం అయ్యి అక్రమ నిర్మాణాలలో పాలుపంచుకుంటూ అవినీతికి తెరలేపినట్లుగా వస్తున్న ఆరోపణలకు ఆజ్యం పోస్తున్నట్లుగా ప్రధాన రహదారే వెంబడే ఎనిమిది షెడ్డు నిర్మాణాలు సాగుతున్నాయి ప్రారంభానికి సిద్ధం సైతం సిద్ధం కావొ స్తున్నాయి గత రెండు వారాలుగా జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలు అధికారులు రోజు తిరిగే ప్రాంతం కావడం విశేషం ఇకనైనా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చి వెయ్యాలని స్థానికులు కోరుతున్నారు.







డీడీ 9 వార్తా, బ్యూరో చీఫ్:

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శామీర్ పేట మండలం కీసర మున్సిపాలిటీ పరిధిలోని తూంకుంట గ్రామంలో కథ కిచెన్ ఎదురుగా జెటర్ రింగ్ రోడ్డుకి అతి సమీపంలో ప్రధాన రహదారి వెంబడి ఎనిమిది అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నవి. నిన్న టౌన్ ప్లానింగ్ అధికారులు తిరిగే ప్రాంతంలోనే అక్రమార్కులు అక్రమాలకు తెగబడ్డారు అక్రమ నిర్మాణాలను ఎక్కడ ఉన్నామో వెతికి అక్రమ షెడ్లను కూల్చివెయ్యాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమ నిర్మాణ దారుల వద్ద భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు అధికంగా ఉన్నాయి అందుకే గత పదిహేను రోజులుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు అటువైపైన తొంగి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలను నిజం చేస్తున్నట్లుగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు.

అక్రమం అని తెలిసినా చర్యలేవీ?

పేదవారు అన్ని కచ్చితంగ ఉన్న కానీ అనుమతి పత్రాలు అందించే క్రమంలో అదే టౌన్ ప్లానింగ్ అధికారులు సామాన్యులను కాళ్లరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరిగితే కానీ కనికరించరు అలాంటిది అక్రమం అని తెలిసిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు అదే షెడ్డు (ఫంక్షన్ హాల్)కథ కిచెన్ వెనుక ఉన్నటువంటిది ఇప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులను వెక్కిరిస్తూనే ఉంది.డిడి9 వార్త రాసిన వరుస కథనాలకు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం తో అప్పటి డిప్యూటీ కమిషనర్ వసంత షెడ్డు (ఫంక్షన్ హాల్)ప్రారంభానికి అడ్డుకట్ట వేశారు అనుకోని పరిస్థితుల్లో డిప్యూటీ కమిషనర్ వసంత ట్రాన్సఫర్ అయి వెళ్లడంతో ఇప్పుడు ఆ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించేం దుకు అక్రమ నిర్మాణదారులు కయుకత్తులు పన్నుతున్నారు అక్రమ నిర్మా దారులకు మద్దత పలుకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పై నిర్ముకం కోల్పోయాము అని స్థానికులు ఆవేదన వ్యక్తం చెస్తున్నారు.

























కూల్చివేతల తరువాత..

DD9 వార ఎఫెక్ట్

సీన్ రివర్స్

జోనల్ కమిషనర్ అదుర్స్

- అక్రమ నిర్మాణాల పై జోనల్ కమిషనర్ సీరియస్
- సుదర్శన్ నగర్ కాలనీలో భారీ షెడ్డు నేల మట్టం
- అక్రమ నిర్మాణ దారుల గుండెల్లో పరుగులు
- జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ మాలెంపాటికి సర్వత్రా ప్రశంసలు
- ఇక పై అక్రమ నిర్మాణాలు జరిపితే చర్యలు తప్పవు

డిడి9 వరుస కథనాలకు కదిలిన యంత్రాంగం

అక్రమ నిర్మాణాలు జరుపుతున్న అక్రమార్కులకు ఇకపై కష్టకాలం వచ్చిందనే చెప్పాలి ఇన్నాళ్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వస్తారులే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తారులే అనుకునే వారికి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ పెద్ద షాక్ నే ఇచ్చారు. సుదర్శన్ నగర్ కాలనీ లో జరిగిన తాజా సంఘటన అక్రమార్కులకు వణుకు పుట్టించింది డిడి9 వార్త వరుస కథనాలకు టౌన్ ప్లానింగ్ యంత్రాంగం కదిలింది. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3 ఏ శివారుల్లో ప్రారంభానికి సిద్ధమైన భారీ షెడ్డు ను తొలుత సీజ్ చేసి గురువారం కూల్చివేసేరు.డబ్బు పరపతి రాజకీయ బలం ఉన్న ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా అనుకుందే తడవుగా చేసెయ్యడంలో జోనల్ కమిషనర్ సిద్ధహస్తుడని స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు అలాగే మిగిలిన అక్రమ కట్టడాలపై సైతం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నారు .



కూల్చక ముందు..







డిడి9 వార్త,స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం హైదరాబాద్ : సెరిలింగం పల్లి జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ మాలెంపాటి తన మార్క్ చూపిస్తున్నా డనే చెప్పాలి రంగారెడ్డి జిల్లా శేరిలింగం పల్లి జోనల్ కమిషనరేట్ ఎదురుగా సాగుతున్న అక్రమ నిర్మాణాల పై డిడి9 వార్త వరుస కథనాలు ప్రచురించింది. వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం లో డిడి9 వార్త సఫలీకృత మైందని చెప్పుకోవాలి ఈ మధ్య కాలంలో డిడి9 వార్త సంధించిన కథనాలకు అధికారుల నుండి సానుకూల స్పందన వెలువడుతున్న నేపథ్యంలో చర్యలు వేగవంతం అయ్యాయని చెప్పుకోవచ్చు. డిడి9 వార్త ప్రచురించిన శీర్షికలు అధికారుల దృష్టికి వెళ్లడంతో చర్యలు తీసుకోవడంతో అక్రమ నిర్మాణ దారుల గుండెల్లో పరుగులు మొదలయ్యాయి.ఈ క్రమంలో జోనల్ కమిషనర్ సుదర్శన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3A రోడ్డు చివరన జోనల్ కమిషనరేట్ ఆఫీస్ నుండి బయటకి వస్తే యాటర్న్ చేసుకున్న మొదటి సిగ్నల్ నుండి కుడి వైపు కొండాపూర్ రోడ్డు ప్రారంభంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలను ఉల్లంఘించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ మాలెంపాటి సిరియస్ అయ్యారు భారీ షెడ్డు ను కూల్చివేసి అక్రమార్కులకు చమటలు పట్టించారు.తొలుత సీజ్ చేసిన షెడ్డు ముందు సీజ్ బ్యానర్ లు ఏర్పాటు చేసారు ఆ తరువాత ఆ సీజ్ బ్యానర్లను అక్రమార్కులు తొలగించారు ఆ తరువాత నిర్ణీత గడువు ఇచ్చి గురువారం కూల్చివేయడం సంచలనంగా మారింది అక్రమ నిర్మాణాలపై డిడి9 వార్త మొదటి శీర్షిక మే 21 న “కొండాపూర్ లో కోకొల్లలుగా అక్రమ కట్టడాలు” రెండవ శీర్షిక అగస్ట్ 7 వ తారీఖున “జోనల్ కమిషనరేట్ ఎదురుగా జోరుగా అక్రమ నిర్మాణాలు””అక్రమ నిర్మాణాలపై ఏసీపీ సీరియస్ “ఆగస్ట్ 20 వ తేదీన “ప్రభుత్వ బోర్డ్ తొలిగింపు క్రిమినల్ కేసులు” ఎక్కడ వంటి శీర్షికలకు స్పందన లభించింది.అక్రమ నిర్మాణాలను వెలుగులోకి తెచ్చిన డిడి9 వార్త ను స్థానికులు అభినందిస్తున్నారు అదే విధంగా ప్రచురించిన శీర్షికలో సర్కిల్ పరిధిలో జరుగుతున్న మరిన్ని అక్రమ నిర్మాణాలపై ఏసీపీ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిడి9 వార్త ద్వారా ప్రజలు అధికారులను కోరుతున్నారు.







